## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:209 | బుధవారం ఫిబ్రవరి 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే



దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, కొత్త ఏఐ టూల్స్ మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,450 దిగువకు చేరాయి. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లకు చేరింది.
సెన్సెక్స్ ఉదయం 83,052.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,294.66) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్ల నష్టంతో 25,424.65 స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.95గా ఉంది.

2లో

## 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

**బస్ టిక్కెట్ పొందే సౌకర్యం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ ,

2లో

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

హైదరాబాద్: మావోయిస్టు కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ మంగళవారం తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి కూడా లొంగిపోయారు. ఈ మేరకు డీజీపీ శివధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలను ప్రకటించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "గత రెండేళ్లలో నలుగురు సీసీఎంలు, 16మంది ఎస్‌ఈఎంలు, 26మంది డివిజన్ కమిటీ సభ్యులు, సెక్రటరీలు.. 85 మంది ఏసీఎస్‌లు, 60 మంది పార్టీ సభ్యులు సహా మొత్తం 591 మంది జన జీవన స్రవంతిలోకి వచ్చారు. తెలంగాణలో పుట్టి, పెరిగిన 11 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు.



2లో

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, ▶2

## లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర

- శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం
- నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్.డి.డి.బి. నివేదికలో వెల్లడి
- అసలు నెయ్యే వాడకుండా రసాయనాలతో ప్రసాదం తయారీ చేసినట్లు సిట్ నిర్ధారణ
- గత పాలకులు, టీటీడీ పాలక మండలి నిర్వాకం వల్లే ఈ ఘోర అపచారం
- హిందూ ధర్మంపై దాడి జరిగితే అందరూ ముక్తకంఠంతో ఖండించాలి
- నిబంధనలు సవరించి అనర్హ సంస్థలకు నెయ్యి కాంట్రాక్టులు కట్టబెట్టారు
- అయోధ్యకు పంపిన లడ్డూల్లోనూ కల్తీ నెయ్యి వాడకం అత్యంత దారుణం



2లో



## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

2లో

## ఏపీలో పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

అమరావతి: ఏపీలో పలువురు డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మరి కొందరికి డిప్యూటీ కలెక్టర్లుగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్‌పై పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయన్నారు.

## రామ్మోహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ.. విమానాశ్రయాల నిర్మాణంపై చర్చ



2లో

## అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులు.. మంత్రులు, డిప్యూటీ సీఎంతో ఫొటోలు



అమృతలూరు: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేలా విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే 30 మంది 9వ తరగతి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. అసెంబ్లీ జరుగుతున్న తీరును విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఫొటోలు దిగారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో

## రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

## ఎల్కతుర్తి ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో



**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 24(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కోతులనడుమ గ్రామంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి వాహనదారులకు హెల్మెట్ అవసరంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాలలో సుమారు 80 శాతం తలకు గాయాల కారణంగానే జరుగు తున్నాయని పేర్కొన్నారు. శిరస్త్రాణం జీవన కవచం అని ఆయన అన్నారు.మీరు సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మీ కుటుంబానికి ఎంతో ముఖ్యమని, ఒక్క క్షణం అజాగ్రత్త కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని హెచ్చరించారు. కేవలం పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకోవడానికి కాకుండా, ఐఎస్ఐ ముద్ర కలిగిన నాణ్యమైన హెల్మెట్‌లను మాత్రమే వినియోగించాలని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా నియమాలు పోలీసుల కోసం కాకుండా, ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణ కోసంపాటించాల్సినవని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు విఠల్, వికిల్ పాల్గొన్నారు.

# బేబీ మౌనిక మృతిలో నిందితులను కఠినంగా శిక్షించాలి రజక సంఘం డిమాండ్


## రజక సంఘం,బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన



**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 24 (జనసముద్రం):**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ వద్ద రజక సంఘం, బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి దేవస్థానం, కుమ్మెర జాతర సందర్భంగా నవజాత శిశువు మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకుడు అడ్వకేట్ బోనగిరి కుమార్ స్వామి మాట్లాడుతూ, రెండు నెలల పసిపాప మృతికి కారకులైన ఎనిమిది మందిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నేత తుకారాం రెడ్డి సమక్షంలోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు.సంఘటనపై బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోనగిరి స్వామి, బండి కుమార్ స్వామి, బోనగిరి నాగరాజు, బోనగిరి వెంకటేష్ (రజక సంఘం యూత్ అధ్యక్షులు), బీజేపీ సీనియర్ నాయకులు నాంపల్లి అశోక్, బహుజనుల కమిటీ అధ్యక్షులు పాక రమేష్, బోనగిరి ఐలయ్య, బోనగిరి సమ్మయ్య, బోనగిరి రాములు, బోనగిరి మహేందర్, వడ్లకొండ రాజు, మర్రిపల్లి రాజు, బోనగిరి రవి, వంచనగిరి రాజు, తంగళ్లపల్లి చంద్రయ్య, వడ్లకొండ ప్రవీణ్, గొడిశాల అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 9 నుంచి ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ



జిల్లాపరిషత్తు(గుంటూరు): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మహిళ, పురుష అభ్యర్థులకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ మార్చి 9 నుంచి గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ)లో ప్రారంభమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీపై అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ డైరెక్టర్, వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ.. మార్చి 9, 10 తేదీల్లో మహిళా అభ్యర్థులకు, 12, 13 తేదీల్లో ఏపీ, 15, 16 తేదీల్లో తెలంగాణలోని పురుష అభ్యర్థులకు ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు.

# రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

మొదటిపేజీ తరువాయి

భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

# రామ్మోహన్‌తో కిషన్‌రెడ్డి భేటీ.. విమానాశ్రయాల నిర్మాణంపై చర్చ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, వివిధ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. వరంగల్, ఆదిలాబాద్, పెద్దపల్లిలో విమానాశ్రయ ప్రాజెక్టులు, రాష్ట్రంలో ప్రతిపాదిత, పనులు జరుగుతున్న విమానాశ్రయ ప్రాజెక్టులపై చర్చించారు. ప్రాజెక్టుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై మంత్రులు సమీక్షించారు. పరిపాలన, సాంకేతిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.వరంగల్ విమానాశ్రయం కోసం 9,533 ఎకరాలు అందుబాటులోకి వచ్చిందని అధికారులు వివరించారు. 2,500 మీటర్ల రన్‌వే నిర్మించనున్నట్లు తెలిపారు. డిజైన్, స్కోప్ ఆఫ్ వర్క్, డీపీఆర్ ఖరారు ప్రక్రియ తుదిదశలో ఉందని అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. జూన్‌లో శంకుస్థాపనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూసేకరణ ఇంకా ప్రారంభం కాలేదని, రన్‌వేకు రక్షణశాఖ భూములు వినియోగించనున్నామని తెలిపారు. విమానయాన, రక్షణ శాఖలు విధివిధానాలు ఖరారు చేస్తాయన్నారు. పెద్దపల్లిలో విమానాశ్రయం నిర్మాణానికి 980 ఎకరాలు గుర్తించామని, దీనికి సంబంధించి ఫీజిబిలిటీ స్టడీ జరుగుతోందని ఏఏఐ ఛైర్మన్ వివరించారు.

# లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర

మొదటిపేజీ తరువాయి

భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం అత్యంత తీవ్రమైన నేరమని, ఈ పాపానికి ఒడిగట్టిన దోషులను కూటమి ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో లడ్డూ కల్తీ వ్యవహారంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు గత పాలకులు ప్రణాళికాబద్ధంగా కుట్ర చేశారని విమర్శించారు. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని తేలితే, సిట్ విచారణలో అసలు నెయ్యే లేదని, పామాయిల్, ఇతర రసాయనాలతో దానిని తయారు చేశారని తేలిందన్నారు. అరాచకాల్లోనూ నూతన ఆవిష్కరణలు చేయడం ఒక్క గత పాలకులకే సాధ్యమైందని ఎద్దేవా చేశారు.

గత టీటీడీ పాలక మండలి చేసిన తప్పులకు వారే జవాబుదారీ అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నిబంధనలను తమకు నచ్చిన విధంగా సవరించి అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. నెయ్యి సరఫరా సంస్థ వార్షిక టర్నోవర్ ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, డెయిరీ రంగంలో అనుభవం, వెన్న తయారీ సామర్థ్యం వంటి కీలక నిబంధనలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. దీనివల్ల 2020-2023 మధ్య కాలంలో సుమారు 20.10 కోట్ల లడ్డూలను నకిలీ నెయ్యితో తయారు చేసి భక్తులకు విక్రయించారని టీటీడీ రికార్డులు చెబుతున్నాయన్నారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూల్లోనూ కల్తీ నెయ్యి వాడటం సిగ్గుచేటన్నారు.

హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు భాష, కులం, ప్రాంతాలకు అతీతంగా స్పందించకపోతే ఈ అరాచకాలు ఆగవని ఆయన హెచ్చరించారు. ఇతర మతాల విషయంలో ఇలాంటివి జరిగితే దేశం గగ్గోలు పెట్టేదని, హిందువుల విషయంలో మాత్రం చులకన భావం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 11 కోట్ల మంది భక్తులకు రసాయనాలతో కూడిన ప్రసాదాన్ని పంపిణీ చేసి, మళ్లీ తప్పు చేయలేదని వాదించడం దారుణమన్నారు. భగవంతుడి సొత్తును దోచుకునే వారి తరాలు నాశనం అవుతాయని, చేసిన తప్పుకు బాధ్యులైన వారు పశ్చాత్తాపపడాల్సిందేనని స్పష్టం చేశారు.

శ్రీకృష్ణదేవరాయల అముక్తమాల్యదలోని పద్యాన్ని ఉటంకిస్తూ.. దేవాలయాల్లో ధనాశ గలవారిని నియమిస్తే రాజ్యం నాశనమవుతుందని పవన్ కళ్యాణ్ వివరించారు. గత ప్రభుత్వ హయాంలో 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి వాడారని సిట్ చార్జ్ షీట్ లో పేర్కొందని, 36 మందిని నిందితులుగా తేల్చిందని చెప్పారు. భగవంతుడి సేవలో నిస్వార్థపరులు ఉండాలి తప్ప, దోచుకునే వారు కాదన్నారు. ఈ మహా అపచారానికి పాల్పడిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడి తీరుతుందని, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సభ సాక్షిగా హామీ ఇచ్చారు.

# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

మొదటిపేజీ తరువాయి

వాళ్లలో కొంతమంది మాతో చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే వారు కూడా బయటకు వస్తారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఎంతో మంది మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు. అలా వచ్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు, పునరావాస ప్రయోజనాలు వెంటనే అందిస్తాం"

"మావోయిస్టుల లొంగుబాటులో కీలకంగా వ్యవహరించిన స్పెషల్ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి, ఆమె టీమ్‌నకు నా అభినందనలు. ఐడీజీ ఇంటెలిజెన్స్ విజయ్‌కుమార్‌ను కూడా అభినందిస్తున్నా" అని తెలిపారు. ఈ సందర్భంగా దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిల స్వస్థలం, విద్యాభ్యాసం, మావోయిస్టులుగా వారి ప్రయాణాన్ని డీజీపీ వివరించారు. జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల హక్కుల కాపాడేందుకు ప్రయత్నిస్తామని అవసరమైతే వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు వేస్తామని డీజీపీ పునరుద్ఘాటించారు.

లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్రయోజనాలివే!

తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం...

తిపిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ: సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ) పొలిట్‌బ్యూరో సభ్యుడు (ాదీవీ)పై రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి.

మల్ల రాజి రెడ్డి ఎలియాస్ సంగ్రామ్: సెంట్రల్ కమిటీ సభ్యుడు (జజవీ)పై రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షలు) నగదు బహుమతి.


బడే చొక్కా రావు ఎలియాస్ దామోదర్: స్టేట్ కమిటీ సభ్యుడు (ాజవీ)పై రూ.20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి.

నూనె నర్సింహ రెడ్డి ఎలియాస్ గంగన్న: స్టేట్ కమిటీ సభ్యుడు (ాజవీ)పై రూ.20,00,000/- (ఇరవై లక్షలు) నగదు బహుమతి.

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90,00,000/-(తొంబై లక్షలు) నగదు బహుమతిని డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కుల రూపంలో చెల్లించనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తారు.

# భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే

మొదటిపేజీ తరువాయి



సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5173 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ప్రధాన కారణాలు ఇవే..

ప్రముఖ ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ క్లాడ్ కోడ్ అనే కొత్త టూల్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పాతకాలపు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన జూదీూా కోడ్‌ను చాలా వేగంగా, తక్కువ ఖర్చుతో ఆధునీకరించవచ్చని ఆ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ప్రభుత్వాలు, ఇన్సూరెన్స్ సంస్థలు వాడే ఐబీఎం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లలో అత్యధికంగా ఈ లాంగ్వేజ్‌నే ఉపయోగిస్తారు. ఈ సిస్టమ్స్‌ను అప్‌డేట్ చేయడం ఐబీఎంకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఆంత్రోపిక్ ప్రకటన వల్ల ఐబీఎం వ్యాపారంపై ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఒక్కరోజే ఆ కంపెనీ షేర్లు 13 శాతానికి పైగా కుంగాయి. 26 ఏళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో ఐబీఎం నష్టాన్ని చవిచూసింది.

ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు భారతీయ ఐటీ కంపెనీలపైనా ప్రభావం పడింది. ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

సుంకాల విషయంలో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి టారిఫ్ భయాలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ భయాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

# సామాన్యులకు అందలం

**●కౌన్సిలర్లుగా చిరు వ్యాపారులు**

**దటీజ్ భట్టి**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి/ గద్దల కళ్యాణ్..





రాజకీయాల్లో సాధారణంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నవారికి, ఆర్థికంగా బలమైనవారికే పదవులతో పాటు పోటీ చేసే అవకాశాలు దక్కుతాయనే అభిప్రాయం ప్రతి ఒక్కరిలో ఉంటుంది. కానీ దానికి విరుద్ధంగా మధిర మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీసుకున్న నిర్ణయం మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లగా పోటీ చేసేందుకు అధికార పార్టీ నుండి చాలామంది బలమైన అభ్యర్థులు ప్రయత్నాలు చేశారు. వారందరినీ కాకుండా కాంగ్రెస్ పార్టీలో తొలి నుండి పనిచేస్తూ, పదవులు రాక ఉండిపోయిన ద్వితీయ శ్రేణి నాయకులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తించి వారికి టిక్కెట్లు ఇచ్చారు. ఇటువంటి వారిలో రోజు పూలు అమ్ముకొని కుటుంబాన్ని పోషించే రసిద్దున్ అనే మహిళకి 13వ వార్డు టిక్కెట్ ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించారు. మూడో వార్డుకు చెందిన బెజ్జం రాజు కారు మెకానిక్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చి గెలిపించారు. అదేవిధంగా 22వ వార్డులో టికెట్ పొందిన గెలుపొందిన ధారా నాగార్జున ఆటో ద్వారా వాటర్ క్యాన్లు ఇంటింటికి సరఫరా చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ, క్రమశిక్షణగా కార్యకర్తగా ఉన్నారు. రిజర్వేషన్ కలిసి రావటంతో వారికి భట్టి విక్రమార్క టిక్కెట్ ఇచ్చి ఎన్నికల ఖర్చులను కూడా భరించి గెలిపించారు. అంతేకాకుండా రాజకీయాలతో సంబంధం లేని సామాన్యులకు సైతం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క టిక్కెట్లు ఇచ్చి గెలిపించారు. 20 వ వార్డులో పోటీ చేసి విజయం సాధించిన బొల్లెద్దు విజయకుమారి, 9వ వార్డు నుండి గెలుపొందిన చారులత, 15వ వార్డులో గెలిచిపొందిన రాజేశ్వరి, సైతం సాధారణ కుటుంబాల నుండి వచ్చిన వారే కావటం విశేషం. ఎన్నికలు అంటేనే డబ్బుతో కూడుకున్న వ్యవహారం. అధికార పార్టీకి గెలుపు కూడా చాలా ముఖ్యం. ఇటువంటి పరిస్థితుల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఎంతో సాహసంతో కూడుకున్న నిర్ణయం తీసుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు ఇచ్చి గెలిపించారు. చిరు వ్యాపారులకు కౌన్సిలర్ టిక్కెట్లు కేటాయించడం ద్వారా ఆయన సామాన్యుల పక్షాన నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందారు. రోజూ కష్టపడి జీవనోపాధి సాగించే చిన్నచిన్న వ్యాపారులు సాధారణంగా రాజకీయాల్లో వెనుకబడి ఉంటారు. అలాంటి వారిని ముందుకు తీసుకువచ్చి ప్రజాప్రతినిధులుగా నిలబెట్టడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే సంకల్పాన్ని భట్టి విక్రమార్క స్పష్టంగా తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల రాజకీయాల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ప్రజల మధ్య నుంచే నాయకత్వం రావాలి అనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచన విధానానికి అనుగుణంగా వ్యవహరించారు. చిన్న వ్యాపారుల సమస్యలను దగ్గరగా తెలిసిన వారే ప్రజాప్రతినిధులైతే, వార్డుల అభివృద్ధి వేగవంతమవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. స్థానికంగా ఈ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. రాజకీయాలు కేవలం అధికారానికి మాత్రమే కాకుండా, సేవా భావానికి కూడా వేదిక కావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీసుకున్న ఈ నిర్ణయం మేధావుల్లో సైతం ఆలోచన రేకెత్తించింది.

### కౌన్సిలర్లు అవుతామని ఊహించలేదు

మధిర మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ నుండి తమకు టిక్కెట్లు ఇచ్చి తమ గెలుపుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కౌన్సిలర్లు షేక్ రసిద్దున్, దారా నాగార్జున బెజ్జం రాజు తెలిపారు, మేము రోజు వారి కూలీ పని చేసుకుని కుటుంబాలను పోషిస్తున్నామని, ఇటువంటి పరిస్థితుల్లో తమకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వటంతో పాటు ఎన్నికల ఖర్చుల సైతం భరించి తమను గెలిపించి అందలం ఎక్కించారని వారు తెలిపారు. మా జీవితాల్లో ఊహించని మలుపు అని వారు అన్నారు. తమకు కాంగ్రెస్ పార్టీ ద్వారా భట్టి విక్రమార్క నాయకత్వంలో వచ్చిన పదవులతో ప్రజలకు మరింత సేవ చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందుతామని వారు తెలిపారు.

## వాటర్ ఎయిడ్ సంస్థ సేవలపై ప్రశంసలు

## నక్కలపల్లిలో ఇంజెక్షన్ వెల్ పనులు ప్రారంభించిన

**●నక్కల పల్లి లో భూగర్భ జలాల పునరుద్ధరణకు 'ఇంజెక్షన్ వెల్' ప్రారంభం**

**●బోర్లకు బూస్టింగ్.. నీటి ఎద్దడికి చెక్ నీటి సంరక్షణ పనులు.**

**●భవిష్యత్ తరాల కోసం నీటి భద్రత గ్రామంలో వాటర్ ఎయిడ్ విశిష్ట కార్యక్రమం.**

**●వాటర్ ఎయిడ్ సంస్థ సేవలపై ప్రశంసలు**

మొయినాబాద్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 24 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ.

నక్కల పల్లి: గ్రామాల్లో భూగర్భ జల మట్టాలు పెంచి, నీటి ఎద్దడిని నివారించడమే లక్ష్యంగా



వాటర్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో నక్కల పల్లి గ్రామంలో ఈరోజు 'ఇంజెక్షన్ వెల్' ఏర్పాటు కై బోర్ త్రవ్వకం పనులను ఘనంగా ప్రారంభించారు.

### భూగర్భ జలా లే లక్ష్యం: సర్పంచ్ యాదయ్య

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో గ్రామ ప్రజలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ఇలాంటి శాస్త్రీయ పద్ధతులు అవసరమని పేర్కొన్నారు. వాటర్ ఎయిడ్ సంస్థ గ్రామాభివృద్ధి, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా మరియు నీటి సంరక్షణపై చూపుతున్న శ్రద్ధ అభినందనీయం అన్ని కొనియాడారు. మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

### బోర్ల కు బూస్టింగ్ లాంటిది: ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్

ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ, ఇంజెక్షన్ వెల్ ద్వారా వర్షపు నీటిని నేరుగా భూమిలోకి పంపి భూగర్భ జలాలను రీచార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇది గ్రామంలోని ఎండిపోతున్న బోర్ల కు ఒక బూస్టింగ్ లా పనిచేస్తుందని, గ్రామ నీటి భద్రత కోసం కృషి చేస్తున్న వాటర్ ఎయిడ్ సంస్థకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

### కార్యక్రమంలో పాల్గొన్న వారు:

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, విలేజ్ సెక్రటరీ యాదగిరి, వార్డ్ సభ్యులు రవీందర్, మల్లేష్, వాటర్ ఎయిడ్ ప్రతినిధి రేవతి మరియు నాయకులు గోపాల్, కాజా పాషా, భాను కుమార్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న

**●ఎమ్మెల్యే భూక్యా ,మురళి నాయక్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 24




మహబూబాబాద్ పట్టణ పరిధిలో తెలంగాణలో ఆదివాసీల గిరిజన సమ్మక్క సారక్క జాతర ఏ విధంగానైతే జరుపుకుంటాము అదే తరహాలో శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతిని కూడా అంగరంగ వైభవంగా ఒక మహా జాతర లాగా నిర్వహిస్తామన్నారుఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అతను హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు సేవాలాల్ మహారాజ్ ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహరాజ్గారు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి అవునత్యం పెంపొందుతుందన్నారు అదేవిధంగా అనంతారంలో ఉన్నటువంటి ఈ యొక్క సంతు సేవాలాల్ మహారాజ్ గుడిని అతి త్వరలో ఈ యొక్క గుడి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు దీనిని గిరిజనుల అందరికీ అంకితం చేస్తానన్నారు. అదేవిధంగా బంజారాలందరూ ఐక్యమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క తల్లి బంజారా బిడ్డకు ఈ మన యొక్క జాతిఖ్యాతిని వారికి వివరించాలని కోరారు మన బంజారా జాతిలో ఎంతోమంది ఒక మంచి స్థాయిలో ఉన్నారని వైఖ్యానించారు ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి .దేశీ రామ్ నాయక్, ఉత్సవాల ప్రత్యేక అధికారి జి.మరియన్న, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మహబూబాబాద్ నియోజకవర్గంలోని, బంజారా సోదరులు, మహిళా మణులు, గిరిజన నాయకులు, అదేవిధంగా ప్రభుత్వ సంబంధిత ఆయా శాఖల అధికారులు, నాయకులు , పట్టణ అధ్యక్షులు పట్టణ కౌన్సిలర్లు నియోజకవర్గ సర్పంచులు ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరు లో జరిగిన మోసాలు ఒక్కవ్యక్తి సైబర్ నేరగల కంటే డేంజర్ అంటున్న ప్రజలు

జనసముద్రం న్యూస్ మధిర

ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

ఇల్లూరు గ్రామంకి చందిన ఒక వ్యక్తి ప్రజలకు బ్యాంక్ లో లోన్స్ ఇప్పిస్తా అని ప్రజలలో అల్లుకు పోయిన ఒక్క వ్యక్తి. హా మనిషి చూస్తే ప్రజలు వామ్మో సైబర్ నేరాగడు కంటే డేంజర్ అంటున్నారు. ఆడవాళ్ళను ఆసరుగా తీసుకొని వాళ్లకు లోన్స్ ఇప్పిస్తా అని చెప్పి వాళ్ళని వాడుకోనే ప్రయత్నం చేసేవాడిని ఆపోతున్న



ప్రజలు అలాగే భర్త చనిపోయిన వాళ్లకి ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తానని చెప్పి వాళ్లకు తెలవకుండానే వల్ల డబ్బులు అతని అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేసుకునేవాడు అని ప్రజలు లబో దిభో అంటున్నా ప్రజలు పూర్తి వివరాలు తర్వాత కదనం లో తొరలో.....

## ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యార్థులకుపాఠాలు బోధించడం తక్కువ.. పెత్తనాలే ఎక్కువ...

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి గద్దల కళ్యాణ్..





ప్రభుత్వ ఉపాధ్యాయుడా గిరి గిరి వడ్డీలు వసూలు చేస్తూసామాన్యులను జలగలా పీక్కుతింటున్న వడ్డీల బ్రోకరాతన పలుకుబడి, డబ్బు తోభార్యను సదూర ప్రాంతం నుండిపక్క స్కూల్ కి డిప్యూటేషన్ వేయించుకున్న ఘనుడువిద్యార్థులకు అన్యాయం చేస్తున్నాడంటూ ఉపాధ్యాయున్ని నిలదీసిన తల్లిదండ్రులుమధిర హరిజన వాడ ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు షేక్ నాగూర్ వలి పై తల్లిదండ్రుల ఆగ్రహంయూనియన్ నాయకుని ముసుగులోపాఠశాల సమయంలో యూనియన్ పనులు, ఫంక్షన్స్ కి హాజరు, గంటల కొలిది ఫోన్ మాట్లాడటంటౌన్ లో గిరి గిరి వడ్డీల వసూళ్లు చేసుకుంటూ విద్యార్థులను గాలికొదిలేసాడంటూతల్లిదండ్రుల ఆవేదనగత సంవత్సరం కూడా ఇదే పాఠశాలలో సోషల్ సబ్జెక్ట్ గాలికొదిలేసారంటు తల్లిదండ్రులు ఆవేదన చెందినపట్టించుకోని అధికారులుఆయనో సంఘ నాయకుడు పొద్దున లేస్తే నీతి, నిజాయితీలు అంటూ సోషల్ మీడియా లో డైలాగులు కొడతాడు బయట వాళ్లకు వేదాలు వల్లి స్తాడు డబ్బు, పలుకుబడి ఉపయోగించిఎక్కడో దూరం గా పనిచేస్తున్న తన భార్యను పక్క పాఠశాలకు తెచ్చుకున్నాడుసంఘం ముసుగులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని ఒత్తిడి తెస్తూ నిత్యం పాఠశాల సమయం లో బయట కు వెళ్లి తన సొంత పనులు చక్కబెట్టుకుని రావడంషాప్ లు వాళ్లకు డబ్బులు వడ్డీకి ఇచ్చి రోజు షాప్ లు దగ్గరకెళ్లి వడ్డీ వసూలు చేసుకుని రావడం ,ఎక్కడ ఫంక్షన్ ఐనా, ఏ శుభ, అశుభ కార్యక్రమానికి అయినా తాను హాజరు కావాల్సిందే పాఠశాల సమయం లో గంటలు కొద్ది ఫోన్ మాట్లాడుకోవడమే పాఠశాల సమయంలో గంటలు కొలది బయట గడుపుతున్న సదరు నాయకుడుపాఠశాలలో క్లాస్ లు వదిలిసిస్టమ్ ముందు కూర్చుని యూనియన్ పనులు చక్క బెట్టుకోవడమేఎప్పటినుండో తల్లిదండ్రులు చెప్తున్నా పట్టనట్టు ఉండటంతో ఉపాధ్యాయుడు షేక్ నాగుర్ వలి ని నేరుగా పాఠశాల్లోనే నిలదీసిన తల్లిదండ్రులు మధిర హరిజన వాడ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరూ కడు పేదవారు లక్షల్లో జీతం తీసుకుంటూ యూనియన్ ని అడ్డుపెట్టుకుని వారిని గాలికొదిలేయడం పెద్ద మనిషిగా చెలా మనికావడం తో తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ సారు మాకొద్దొంటూ మా పిల్లలకు న్యాయం చెయ్యండంటూ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారులను వేడుకుంటున్న తల్లి దండ్రులు.

## అర్హులైన వారికి పెన్షన్ రాకుండా అనర్హులు వారు పించిని తీసుకుంటున్నారు వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి పెన్షన్ అందజేయడం ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత కానీ మధిర మండలం ఇల్లూరు గ్రామంలో ఉన్నటువంటి కొంతమంది యువకులకు, యువతలకు, అనర్హులకు పెన్షన్ వస్తుందని ఇల్లూరు గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు మనస్థాపానికి గురవుతున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ చట్టపరంగా తీసుకొని అర్హత లేనివారికీ, ఇచ్చే పెన్షన్ నిలిపివేయడం ప్రభుత్వం యొక్క బాధ్యత. అనర్హులకు పింఛన్లు, మంజూరు చేసిన పొందిన వారిపై కఠిన చర్యలు. ప్రజా ఫిర్యాదుల, సామాజిక తనిఖీల( సోషల్ అడిట్)ద్వారా , అనర్హులను తొలగించి , వారి నుంచి పింఛన్ సొమ్మును రికవరీ చేయవచ్చు అర్హులు : వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, బోదకాలు బాధితులు,.అనర్హులు : ఆదాయపు పన్ను చెల్లింపు దారులు, ప్రభుత్వ ఉద్యోగులు, నాలుగు చక్రవాహనాలు, కలిగి ఉండడం. నిర్దేశిత విస్తీర్ణం కంటే ఎక్కువ భూమి, భారీగా ఆస్తులు కలిగి ఉండటం. చర్యలు:అనర్హులను గుర్తించడంటనే పెన్షన్ రద్దు చేస్తారు. ఇప్పటివరకు పొందిన పెన్షన్ డబ్బులను రికవరీ చేసి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు అర్హులు అయినటువంటి వారికి మాత్రమేపెన్షన్ రావాలి అని ప్రజలు తలబాదుకుంటున్నారు అర్హులైనటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని వారికి వచ్చే పెన్షన్ రద్దుచేసి వారి దగ్గర పెన్షన్ డబ్బులను రికవరీ చేసి ప్రభుత్వానికి అందజేయాలని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు కోరుకుంటున్నారు.

## రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామానికి వెళ్తున్న రాజ్యసభ సభ్యులు ఆమనగల్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ నాయకులు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. ఆధ్వర్యంలో బిజెపి పార్టీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య. ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్. కౌన్సిలర్స్ మక్తల వెంకటయ్య,ఎర్రవోలు మహేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్,మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, తెలంగాణ ఉమెన్ రైట్స్ చైర్మన్ బొల్లు మహేందర్,కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, బిజెపి పార్టీ సీనియర్ లీడర్స్ విష్ణు చారి, వెంకటేష్, వడ్డె రాజు, ఆనంద్, భరత్,సాయికుమార్,దుర్గాప్రసాద్ చెక్కల సాయి, బిట్టు రాములు, భాస్కర్ ప్రజాప్రతి,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ డిఏ బకాయిలు విడుదల చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 24




తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా శాఖ కోశాధికారి నాగరాజు అధ్యక్షతన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమం జరిగింది. మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగముని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఐదు డిఏల పెండింగ్ బకాయిలు ఉండడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గృహ నిర్మాణ, అనారోగ్య, పిల్లల చదువుల విషయంలో ఆర్థిక నిర్ణయాలు తీసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేవలం పోరాటాల ద్వారా మాత్రమే హక్కులు సాధించబడతాయని సిపిఎస్ విధానం దేశవ్యాప్తంగా ఉద్యోగులను అభద్రతాభావంలోకి నెట్టిందని దేశవ్యాప్త ఉద్యమాలు, నిరసనలు మండల స్థాయి నుంచే ఇంకా తీవ్రతరం కావాలని ఉద్యోగులు దశల వారి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు,సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు...

**●ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు.**

**●కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరేయ్ అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ...**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే అరేయ్ అలయ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన , అరేయ్ ఎలెవ్ క్యాంపెయిన్ -2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ



సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.సుమారుగా 3000 మంది విద్యార్థిని,విద్యార్థులు వివిధ కళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు.ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం



సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే...

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి ,ప్రవీణ్,రమాదేవి, విజయ,రాకేష్, విజయసింహారెడ్డి, ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ యాస వెంకట నారాయణకు మృతి పార్టీకి తీరని లోటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 24

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచారాయి తండా గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నాయకులు కురవి సబ్ డివిజన్ కార్యదర్శి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ యాస వెంకట నారాయణ సంతాప సభ గ్రామ కార్యదర్శి కామ్రేడ్ బానోత్ రుప్ల అధ్యక్షతన సంతాప సభలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవాత్ లింగన్న ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ కామ్రేడ్ యాస వెంకట్ నారాయణ చిన్న వయసు నుండే విప్లవోద్యమం లో చురుకైన పాత్ర పోషించాడని డోర్నకల్ మండలం తాసిల్దార్ బంజర గ్రామంలో గ్రామస్థాయి నుంచి ప్రస్థానం



కొనసాగిస్తూ చని పోయినటికీ అంచలంచెలుగా ఎదుగుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ నాయకునిగా పార్టీ కురవి సబ్ డివిజన్ కార్యదర్శిగా అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగాడాని అనేక ప్రజా ఉద్యమాలలో ముందు భాగంలో ఉంటూ కొరివి డోర్నకల్ మండలంలోని పార్టీ శ్రేణులను ప్రజాసంఘాల సభ్యులను భాగస్వాములు చేసేందుకు తీవ్రమైన కృషి చేసేవాడని పెద్దదిక్కుగా ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించాలని 85 సంవత్సరాలు పైబడిన కూడా అనారోగ్య సమస్యలు ఎదురైనా కూడా విప్లవోద్యమము పట్ల అంకితభావంతో దృఢ సంకల్పం కలిగి ఉండేవాడని ఈనాడు విపవోద్యమంలో పనిచేస్తున్న యువతరానికి ఆదర్శప్రాయంగా నిలిచాడని వెంకటనారాయణ భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ వారి సిద్ధాంతాలు లక్ష్యాలు ఆశయాలు ఇంకా మిగిలి ఉన్నాయని వాటిని పూర్తి చేసే బాధ్యత మనందరి పైన బాధ్యత ఉందని వారు చూపించడం మార్గంలో మనమందరం ముందుండి నడిపించడమే వెంకటనారాయణ కి మనంఅర్పించే నిజమైన నివ్వాలని వారికి వినంబరంగా నివాళు లర్పిస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కురవి డోర్నకల్ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి సామా పాపయ్య బానోతు రూపుల బానోతుల భానోతు తావు బానోతు అప్ల అక్కెనపల్లి వెంకన్న అనసూయ అర్జియా తదితరులు పాల్గొన్నారు

## ఫోక్సో కేసులో తీర్పు విలువరించిన స్పెషల్ సెషన్స్ జడ్జి...

**●నిందితుడికి 20 సం,లు కఠిన కారాగార శిక్ష.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

కొత్తగూడెం లీగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... పాల్వంచ మండలం జగన్నాథ పురం గ్రామము కు చెందిన మైనర్ బాలిక తండ్రి తన ఫిర్యాదులో 2022 జూన్ 4 న పాల్వంచ రూరల్ పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులో తన మైనర్ కుమార్తె(17) పాల్వంచ లోని నేతాజీ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసిందని, జూన్ 4 న సర్టిఫికెట్లు కాలేజీ నుండి తెచ్చుకుంటానని వెళ్ళిందని, కాలేజీ కి వెళ్ళి విచారించగా పాల్వంచ మండలం రంగాపురం నివాసి ఆటో డ్రైవర్ మాలోత్ దుర్గా ప్రసాద్ తో చనువు గా ఉంటుందని తన స్నేహితులు తెలిపారని సాయంత్రం వరకు చూసినా రానందున, పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డీఎస్పీ టి.సత్యనారాయణ దర్యాప్తులో మాలోత్ దుర్గా ప్రసాద్ ఈ అత్యాచారానికి పాల్పడినాడని విచారణలో తెలిసింది. అనంతరం దర్యాప్తు ఆధారంగా అప్పటి పాల్వంచ డిఎస్పి ఎన్ . వెంకటేశ్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. కోర్టు లో వాదోపవాదాలు విన్న అనంతరం మలోత్ దుర్గా ప్రసాద్ పై నేరం రుజువు అయినది. కోర్టు తీర్పు సెక్షన్ 6 ఫోక్స్ యాక్ట్ ప్రకారం స.2ూ లు కఠిన కారాగార శిక్ష ,రు.5000/- జరిమానా, సెక్షన్ భారత శిక్షా స్మృతి 366(ూ ) ప్రకారం 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష , రూ. 5000/- మొత్తం రూ.10,000/- చెల్లించని యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష , అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ నిర్వహించారు. లీగల్ సపోర్ట్ ఆఫీసర్ భరోసా సెంటర్ జి.శిరీష,కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య ,కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్ వీరభద్రం, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. పి.వేణు లు సహకరించారు.వ

## మలిదశ తెలంగాణ ఉద్యమకారిణి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిణి జలజక్క మరణం కళారంగానికి తీరని లోటు....

**●డిపిఆర్ఓ. రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి : 24.

మహబూబాబాద్ జిల్లా

ఉద్యమగాయని రచయిత్రి జలజక్క అకాల మరణం కళా కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, క్యాన్సర్ మహమ్మారి అక్కను కభలించిందని, కళాకారుల కళ్ళల్లో తీవ్ర దుఃఖహాన్ని మిగిల్చిందని అన్నారు. పీడిత కళాకారుల మహిళల ప్రజల సమస్యలు ఏక్క డైతే వుంటాయో అక్కడ తను నిర్మోహమాటపు పోరాటం చేపట్టేది అణిచివేత ఉన్నచోట తన కలంతో పాట రాసి ధైర్యంగా గళం విప్పి పాడేది. ఎదిరించే తత్వమున్న మంచి



భావజాలంగల జలజక్క తెలంగాణ సాంస్కృతిక సారధి లో ప్రధాన కార్యాలయంలో ఉంటూ కళాకారుల పక్షాన సమస్యలపై పోరాడేదని, రెడ్డి భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికి కళా కుటుంబాలే తన కుటుంబశీగా భావించేదని సమస్యల పట్ల పోరాడేదని, ఎ లోకాన ఉన్నా తన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా కోర్ట్ ఆవరణలో గల అమరవీరుల స్తూపం వద్ద చిత్రపటానికి పూలతో అధికారులు, జిల్లా కళాకారులు ఘనంగా నివాళి లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి మరియు మెప్మా అధికారిని కళాకారులు కోమిరే వెంకన్న, గడ్డం రాజమౌళి, రవీందర్ గౌడ్, బండ వెంకన్న, ఐలేష్ కుమార్, భరత్, యుగేందర్, పరమేష్, ప్రవీణ్ కుమార్, బిక్షపతి, కవిత,అశ్విని, కీర్తి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**●ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ .**

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

మంగళవారం ఆమనగల్ మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు నిర్వహించానున్న ఇంటర్మీడియట్ విద్యార్థి విద్యార్థులు పరీక్షకేంద్రని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానకి రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, 14వ వార్డు మోక్తాలు కౌన్సిలర్ వెంకయ్య,వారితో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్. కలిసి ఎగ్జామ్ సెంటర్ ని పరిశీలించడం జరిగింది ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవద్దని మంచినీరు, విద్యార్థులకు



బాత్రూంలు, అన్ని సౌకర్యాలు కల్పించాలని చైర్మన్ పత్య నాయక్. వారికి సూచించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ నాయక్, పూసల సత్యం, అలీమ్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకులు కుమార్ గౌడ్, ఫరీద్, నాజర్, తాళ్ల రవి, గుద్దేటి శివ, తదితరులు పాల్గొన్నారు

## ఛలో సెక్రటేరియట్లిఆర్ టి సీ ఉద్యోగుల నిరసన

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 24

ఆర్ టి సి ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం అవ్వకుండా కుషాయిగూడ డిపో నాయకులను ముందస్తు అరెస్టు చేసిన కుషాయిగూడ పోలీసులు.....

అరెస్టైన వారిలో

1. సాజిద్ మహమ్మద్
2. మచ్చ బాబు
3. ఈ. నరేందర్ కుమార్

సాజిద్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన ఆర్టీసీకి సంబంధించిన అంశాలను అమలు చేయాలని శాంతి యుతంగా తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పోలీసు అధికారులు అనుమతి ఇచ్చి ముందస్తు అరెస్టు చేయడం చాలా విచారించ దగిన విషయం




......భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల లోబడి నిరసనలు తెలపడం నేరమా....?ప్రజా సంఘాల నాయకులు ,మేధావులు, విద్యా వంతులు అందరూ గొంతు విప్పక తప్పదు.....ఆర్టీసీ ఉద్యోగులందరూ ఐక్యతతో ఉంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమాలు చేయాటానికిసిద్ధంగా ఉండాలని కోరారు...

## ఇంటర్ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన

**ఉప సర్పంచ్ గాండ్ల సురేష్..**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపటి నుండి జరగబోవు ఇంటర్ బోర్డు పరీక్షల సంబంధించిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యులు కొలపిన్ని మానస . ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటుచేసిన సౌకర్యాల గురించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సత్య ప్రకాష్ ను అడిగి తెలుసుకుని పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు



ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సూచన చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మాజీ కార్పొరేటర్

జనసముద్రంలో కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో త్రాగు నీరు మరియు డ్రైనేజీ లైన్స్ కు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో మాట్లాడుతూ సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో



పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజు గౌడ్, అనిత, రోహిణి, కల్పన, అంజమ్మ, కళావతి, శేఖర్, శ్రీనివాస్, సంపత్, యోశోద, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర గ్రామంలో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 24 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య (80) గడ్డి మందు (పురుగుల మందు) తాగి మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు లింగయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రెండు నెలల క్రితం ఆయన కాలు విరగడంతో ఇంటికే పరిమితమయ్యాడు. కాలు పూర్తిగా అతకదనే అనుమానంతో మనోవేదనకు గురై జీవితం పట్ల విరక్తి చెందాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించాడు.కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎంజీఎం హాస్పిటల్కు తరలించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- ఈనెల 25 నుండి ఏప్రిల్ 18 వరకు పరీక్షలు
- 20035 మంది విద్యార్థులు 42 పరీక్షా కేంద్రాలు
- జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి

**జన సముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 24: (కోహెడ ప్రసాదరావు)**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కే.హైమావతి తెలిపారు.

ఈనెల 25వ తేదీ నుండి ఏప్రిల్ 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 10089 మంది మొత్తం 20035 మంది పరీక్షలకు హాజరుకానుండగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎలాంటి ఆవంచనీయ




సంఘటన జరగకుండా ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామని తెలియజేశారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల (మార్చి) 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 163 దీచీూ సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, పరీక్ష సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు.
అలాగే విద్యార్దులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.
అలాగే పరీక్షల సమయంలో విద్యార్దులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం 14416 కి ఫోన్ చేస్తే నిపునులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు విద్యార్దులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం 9949330191 కి ఫోన్ చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిపిఓ రవీందర్, ఆర్టీసీ, రవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 24**

మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ (సి సెక్షన్) ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు,
ఈ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల పైన ప్రారంభ ఉపన్యాసం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యం, శిశువుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి,



వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు.
పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం జిల్లా లోని స్కానింగ్ సెంటర్ లను తరుచు గా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా లో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేశ్ ఐ యం ఏ అద్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తొర్రూరు అద్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు. జిల్లాలో సురక్షిత మాతృత్వాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించడం లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి,

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**

**ఫిబ్రవరి 24, 2026 :**

10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి



అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్నపత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది, సి సి కెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు, వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని, ఫర్నిచర్ పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు. క్లాక్ రూమ్, కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అల్పాహారం పథకం క్రింద సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూ వివరాలు అందించడం జరిగిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షల కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై రాజకీయ కక్షసాధింపు చర్యలు ఆపాలి: కేతవత్ బాబురామ్ నాయక్





**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి.24 దేవరకొండ నల్గొండ జిల్లా**

ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై రాజకీయ కక్షసాధింపు చర్యలు ఆపాలి కేతవత్ బాబురామ్ నాయక్
డిమాండ్ చేశారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూవృత్తినే దైవంగా భావించి, అత్యంత నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తున్న ప్రభుత్వ అధికారులను రాజకీయ కారణాలతో వేధించడం అప్రజాస్వామికమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్ టి ఐ ఎస్ ఎస్) జాతీయ అధ్యక్షుడు కే.బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు తీసుకున్న చట్ట విరుద్ధ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.?ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం మారిన వెంటనే వ్యక్తిగత కక్షలతో నిజాయితీ గల అధికారులను టార్గెట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఎటువంటి ముందస్తు వారెంట్ లేకుండా, అసంపూర్ణ డాక్యుమెంటేషన్తో సునీల్ నాయక్ ని అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు చేసిన ప్రయత్నాన్ని పాట్నా సివిల్ కోర్టు తిరస్కరించడం న్యాయానికి లభించిన తొలి విజయమని ఆయన అభివర్ణించారు. చట్టాన్ని రక్షించాల్సిన వారే నిబంధనలు ఉల్లంఘించడంపై కోర్టు మొట్టికాయలు వేయడం పోలీసుల అత్యుత్సాహాన్ని ఎండగట్టిందన్నారు.?గోర్ బంజారా జాతి గర్వించదగ్గ బిడ్డ, నిప్పులాంటి నిజాయితీ గల సునీల్ నాయక్ కి బంజారా సమాజం అంతా వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ధర్మం వైపు నిలబడే అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని, న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని, సునీల్ నాయక్ గారికి తమ సంస్థ (ఆర్ టి ఐ ఎస్ ఎస్ ) మరియు గిరిజన సంక్షేమ సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బాబురామ్ నాయక్ వెల్లడించారు.

# కరాటే పోటీల్లో కప్పు సాధించిన వారిని సన్మానించిన బండి రమేష్

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల కోసం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు . గతవారం గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన సీఎం కప్పు కరాటే పోటీల్లో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు గోల్డ్ మెడల్ ఒకరు బ్రాంజ్ మెడల్ సాధించారు. అండర్ 17 విభాగంలో మహమ్మద్ జుబేర్ 55 కిలోలు , 18 ప్లస్ విభాగంలో సిహెచ్. సంజయ్ 60 కేజీలు గోల్డ్ మెడల్స్ 18 ప్లస్ విభాగంలో బిహెచ్.నమ్రత 61 కేజీ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరు మంగళవారం బండి రమేష్ ని హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీస్సులు




తీసుకున్నారు. ఆయన వీరికి శాలువా కప్పి సన్మానించారు .అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో కరాటే మహిళల ఆత్మ రక్షణ తో పాటు పురుషులకు స్వీయ రక్షణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి కబాడీ కరాటే తో పాటు ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతి సైతం అందజేసింది




అన్నారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన స్థానికుడు అబ్దుల్ బాకీ వాక్యాన్ని రమేష్ ఈ సందర్భంగా అభినందించారు మరింత మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి కరాటే లో శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మరణానికి కారణమైన వారిని కఠిన కారాగార శిక్ష వేయాలి...

- పాప కుటుంబానికి ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి..
- సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.

**దామరచర్ల మండలం.ఫిబ్రవరి 24.(జనసముద్రం న్యూస్):**

నాగర్ కర్నూలు జిల్లాలో కుమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడిచేసి రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు,రజక కులానికి చెందిన చంద్రకళ అతని కుమారుడు గణేశ్ మల్లన్న దేవుని దర్శనానికి వెళుతుండగా కొంతమంది అగ్రకులాల వారు కుల దుర అహంకారంతో అడ్డుకొవడంతో పసిపాప మృతి చెందడంపై సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ ఆవేదన వ్యక్తం చేసారు,చంద్రకళ ఆమె కొడుకు గణేష్ కోడలు మరియు కూతురుని బూతులు తిడుతూ దారుణంగా కొట్టడమే కాకుండా రెండు నెలల పసిపాప ఉందని కూడా కనికరం లేకుండా పాప మృతికి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారి మీద దాడి హేయమైన చర్య అని తీవ్ర అస్వస్థతతో ఉన్న రెండు నెలల పసిపాప అని కనికరం ఏమాత్రం మానవత్వం లేకుండా రాక్షసులు లాగా



ప్రవర్తించిన వ్యక్తులను కఠినంగా శిక్ష వేయాలని ఈ విధంగా మరొకరు చేయాలంటే భయపడి పోయేలా చట్టాలు తేవాలని పాప మృతి పై ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,అలాగే వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని దోషులు ఎంతటి వారైనా శిక్ష పడే దాక కుల మతాలకు పార్టీలకు అతీతంగా పోరాడాలన్నారు.

# రాష్ట్ర కార్యదర్శి, బడే దామోదర్ అలియాస్ చొక్కారావు లొంగుబాటు.

**జాన సముద్రం తాడ్వాయి మండల ప్రతినిధి. దుబాసి సుధాకర్**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇతను 30 సంవత్సరాలపాటు అజ్ఞాతంలో ఉన్నాడు. 2024 డిసెంబర్లో అప్పటి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "పోరుకన్నా... ఊరు మిన్న" అనే కార్యక్రమం ద్వారా బడే దామోదర్ తల్లి బతుకమ్మ గారు. ఇంటికి రా బిడ్డ... అని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.



బడే దామోదర్ అలియాస్ చొక్కారావు తో సహాదేవ్ జీ, మరో నలుగురు టాప్ నక్సల్ లీడర్స్ లొంగుబాటుమావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు, ఇద్దరు కీలక నేతలు మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డిలు తెలంగాణా డీజీపీ శివధర్ రెడ్డి ముం దు లొంగిపోయారు. తల్లి. బతుకమ్మ గారు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

## మార్చి 27 మరియు 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి డ పట్టాభిషేకం ఉత్సవాలలో భక్తుల సౌకర్యాల కొరకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులతో చర్చించి సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**





శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం ప్రసాద్ పథకం కింద పనులు జరుగుతున్నందున మార్చి 20వ తేదీ నాటికి పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టిన టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని,ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుత భద్రాచలంలో స్వామివారి కల్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే విఐపి లకు వీవీఐపీలకు ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున వారికి కేటాయించిన సెక్టార్లలో ఉదయం నుండే విధులలో ఉండి విజయవంతంగా జరిగేలా చూడాలని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కళ్యాణం పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన అన్నారు.

అనంతరం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు.

ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, డి ఆర్ డి ఓ విద్యాచందన, దేవస్థానం ఈవో దామోదర్ రావు, మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బం పాల్గొన్నారు.

## వసంత నగర్ లోని పార్క్ ను ఇండోర్ స్టేడియం ను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ గంగాధర్ తో మందాడి శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25**



కూకట్పల్లి కేపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డిప్యూటీ కమిషనర్ గంగాధర్ తో కలిసి మంగళవారం రోజున వసంత్ నగర్ లోని పార్క్ మరియు ఇండోర్ స్టేడియం (షటిల్ కోర్ట్) ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పార్కులో మౌలిక సదుపాయాలు అలాగే ఇండోర్ స్టేడియంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సరిచేయాలని డిప్యూటీ కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర నాగేశ్వరరావు, సుబ్బారావు, దేవి ప్రసాద్, అనిల్ మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు ఘోర రోడ్డు ప్రమాదం





**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 24 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఎల్కతుర్తి వద్ద జరిగిన ఈ ఘటనలో హుజురాబాద్ నుండి హనుమకొండ వైపు వెళ్తున్న లారీ పక్కగా అదే దిశలో ప్రయాణిస్తున్న బైక్ స్కిడ్ కావడంతో ప్రమాదం సంభవించింది. బైక్‌పై భార్యాభర్తలు ప్రయాణిస్తున్నట్లు సమాచారం ప్రమాదంలో భర్తకు స్వల్ప గాయాలు కాగా, భార్య కాలు మీదుగా లారీ వెనుక టైరు వెళ్లడంతో ఆమె కాలు తీవ్రంగా నుజ్జునుజ్జు అయినట్లు తెలుస్తోంది. ఘటన స్థలానికి వెంటనే చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వారిని మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎంజీఎం)కుతరలించారు.బాధితులు హుజురాబాద్ సమీపంలోని కనుగులగిద్దె గ్రామానికి చెందినవారని ప్రాథమిక సమాచారం. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం,





### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 24, 2026:**

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిపిఓ/ఆర్ ఐ యాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి తహసిల్దార్ మల్లికార్జున్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య మాట్లాడుతూ గతంలో వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏ. లుగా సేవలు అందించిన వారు గ్రామంలో జరిగే అన్ని విషయాలను ప్రభుత్వానికి అందించి ప్రజా సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు గ్రామ పాలన అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో ధ్రువపత్రాల జారీ, లబ్ధిదారుల ఎంపిక జి పి ఓ ల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. కులం, ఆదాయం ఇతర ధ్రువపత్రాల కొరకు మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చని, తద్వారా సమయం ఆదావుతుందని, పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, గత అనుభవం దృష్ట్యా రికార్డులపై గ్రామ పాలన అధికారులు అవగాహన కలిగి ఉన్నారని, ఈ మేరకు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సర్వేయర్ కు సహాయకులుగా వెళ్లవలసి ఉంటుందని, తద్వారా గ్రామ సంబంధిత భూములపై అవగాహన పొందుతుందని, గ్రామ పాలన అధికారులు తమ విధులు, అధికారాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విరాసత్, ముటేషన్ల విషయంలో మోకా మీద విచారణ జరపాలని సూచించారు. విధుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉంటే ఎక్కడైనా దిగొచ్చు

### -రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 24 :(కోహెడ ప్రసాదరావు)**



ఇంటర్ పరీక్షల సమయాల్లో హాల్ టికెట్ ఉంటే ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఎక్కడైనా దిగవచ్చు నని రాష్ట్ర రవాణా శాఖ బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేకంగా నిర్ణయం తీసుకుందని ఆయన మంగళవారం వెల్లడించారు.ఇంటర్మీడియట్,పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.ఇంటర్మీడియట్ ,పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సు ఆపరేషన్స్ పై సచివాలయంలో ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ,మార్చ్ 14 వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ఉండడంతో పరీక్షల సమయం ఉదయం ,మధ్యాహ్నం సమయంలో అదనంగా బస్సులు ఉంచేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఎండి నాగిరెడ్డి ఇతర ఆర్టీసీ అధికారులతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల సమీపిస్తుండడంతో విద్యార్థులకు బస్సులు ఇబ్బందులు లేకుండా కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించుకోవడం జరిగిందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సులు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. బస్సుల ఆపరేషన్ మరింత కిందిస్థాయి వరకు పంపించడం జరిగిందన్నారు. పరీక్షా సమయంలో బస్సుల హాల్టు స్టాప్ ఉన్నా లేకున్నా బస్సులు ఆగేలా హాల్ టికెట్ ఆధారంగా పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను దింపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. దీనిని ప్రతి డిపో మేనేజర్ ద్వారా ఆర్టీసీ కండక్టర్ , డ్రైవర్లకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఇలాంటి మానసిక ఆందోళన చెందకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని రవాణా శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.. హాల్ టికెట్ ద్వారా విద్యార్థులకు కావాల్సిన స్టాప్ దగ్గర దిగడానికి ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడి లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాల ఏర్పాటు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 24:**



జైపూర్ మండలంలోని వేలాల గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజున వేలాల గ్రామ సర్పంచ్ డేగ స్వప్న బినగేష్ ఆధ్వర్యంలో బంజరు దొడ్డి వద్ద నూతనంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేలాల సర్పంచ్ డేగ స్వప్న, నగేష్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ వేలాల యూత్ పర్యవేక్షణలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్టు గ్రామంలోని సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అండగా శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్

**మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 24 ,జనసముద్రం న్యూస్**




మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 'సింగిల్ పేరెంట్' (ఒంటరి తల్లి లేదా తండ్రి) కలిగిన విద్యార్థులకు శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ చేయూతనిచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

అసోసియేషన్ ప్రతినిధి సాయికిరణ్ స్వయంగా కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచిస్తూ, ఆత్మవిశ్వాసం పట్టుదలతో చదువుకుంటే విజయాన్ని సాధించవచ్చని ప్రేరణాత్మకంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెపి మోర్గన్ ప్రతినిధి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు అవసరమైన కంప్యూటర్ కోర్సుల్లో తమ సంస్థ తరపున ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రకటించారు. ఈ శిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు.చైతన్య రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రాజు మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధి కోసం దాతలు చూపుతున్న ఈ ఆదరణ అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులతో డిగ్రీ పూర్తి చేసి, తమపై నమ్మకం ఉంచిన వారి విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు.తమ చదువుకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్‌కు విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,ఫిబ్రవరి,25,2026

## ఎమ్మెల్యే గారూ... మిగతా సగం సీసీ రోడ్డు కూడా పూర్తి చేయగలరని వేడుకొంటున్నాం : రామకోటయ్య బజార్ ప్రజలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 24;**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీసీ రోడ్డు సగం వేశారు, మిగతా సగం రోడ్డు వేయకుండా మరిచారు. ఈ విషయం ఎక్కడో కాదు, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామం ఎంట్రన్స్ లో గల రెండో బజార్ (రామ కోటయ్య బజార్) లో మనకు దర్శనమిస్తుంది. దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకొని మిగతా సగం సీసీ రోడ్డు వేసి, మా యొక్క ఇబ్బందులు తీరుస్తారని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని, ప్రభుత్వ ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. అలాగే వీధి దీపాలు లేక రాత్రి పూట నడవాలంటే చీకట్లో నరకయాతన అనుభవిస్తున్నాం, దయచేసి స్తంభాలకు వీధి లైట్లు కూడా ఏర్పాటు చేయాలని రామ కోటయ్య బజార్ ప్రజలు కోరుతున్నారు.

## ఏపీఆర్జేసీలో ఇంటర్ సెకండియర్ పరీక్ష కేంద్రం



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 24.**
నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లోని ఏపీఆర్జేసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం మంగళవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి పరీక్ష కేంద్రం లో ఉదయం ఎనిమిది గంటలకే ఆయా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేరుకున్నారు ఏపీఆర్జేసీ పరీక్షా కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల, ఏపీఆర్జేసీ కళాశాల చెందిన 234 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా,3 విద్యార్థులు గైర్హాజరయ్యారు .231 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను, సీసీ కెమెరాల ద్వారా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

## మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ తో జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 24;**
పల్నాడు జిల్లా మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తో మంగళవారం ఉదయం 11గం.ల నుండి 12గం.ల మధ్య డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణం లోని చెన్నకేశవ కాలనీ నందు బస్సులకు రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కోరగా రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు డియం చెప్పారు, దుర్గి నుండి గురజాల కు బస్ సర్వీసు ఏర్పాటు చేయాలని ఇద్దరు ప్రయాణీకులు కోరగా ప్రస్తుతం డిపోలో అదనపు బస్సులు లేవని రాగానే దుర్గి నుంచి గురజాలకు బస్ సర్వీసు ఏర్పాటు చేస్తామని డిఎం చెప్పడం జరిగింది., కంభంపాడు గ్రామం నందు ఎక్స్ప్రెస్ బస్ సర్వీసులను రిక్వెస్ట్ గా ఆపాలని ఆరుగురు కోరగా, కంభంపాడు గ్రామం నందు రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు చేయటమైనదని చెప్పారు. మాచర్ల నుండి కర్నూలుకు ఎక్స్ప్రెస్ బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని ముగ్గురు అడుగగా ప్రస్తుతం మాచర్ల డిపో పరిధిలో అదనపు బస్సులు లేవు. అదనపు బస్సులు రాగానే ఎక్స్ప్రెస్ సర్వీస్ వేస్తామని డిఎం సమాధానం ఇచ్చారు. మాచర్ల నుండి కర్నూలు బస్సు సర్వీస్ బోర్డ్ ఆత్మకూరు నందు ఏర్పాటు చేయాలని ఒకరు ఫోన్ చేసి అడగడం జరిగిందని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు. పై సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాచర్ల నుండి నర్సరావుపేట, చిలకలూరిపేట వెళ్ళే బస్సులు టైం ప్రకారం తిరిగేలా చూడాలని ప్రయాణీకులు కోరగా, ఆ రూట్లో తిరిగే డ్రైవర్లకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు.



మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్, బత్తుల వీరాస్వామి

## ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 24,**
విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటు స్పోర్ట్స్ మీట్ కు సభాపతి అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా ఈ క్రీడా ఉత్సవం ప్రారంభం కానున్నదని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. అలాగే 156 మంది శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, రాష్ట్ర మంత్రులు ఈ క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ , విద్య శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి స్పీకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. అనంతరం కొంత సేపు ఆయనతో ముచ్చటించటం జరిగిందని ఆమె తెలియజేశారు.

## అక్రమ పుల్ల మరియు కలప ట్రాక్టర్ స్వాధీనం

### కన్నాపురం అటవీశాఖ కార్యాలయంలో అధికారులు స్వాధీనం చేసుకున్న పుల్ల మరియు కలప ట్రాక్టర్,

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 24,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, అక్రమ పుల్ల మరియు కలప ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు కన్నాపురం అటవీశాఖ రేంజర్ వి.భాను ప్రకాష్ మంగళవారం పేర్కొన్నారు, అక్రమంగా పుల్ల మధ్యలో కలపను ట్రాక్టర్ పై తరలిస్తున్న సమాచారంతో ఎఫ్ఎస్ఓ మణికుమారి, నవీన్ మరియు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారన్నారు,పుల్లను మరియు కలపను తరలిస్తున్న ట్రాక్టర్ గుర్తించి రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశామన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 24**
మండల పరిధిలోని మండాది గ్రామంలో కొలువుదీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం పొద్దుపోయే వరకు జరిగిన ఉత్సవాల్లో ఆమె పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా గ్రామ పెద్దలు, కూటమి పార్టీల నాయకులు శోభారాణికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆమె వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోరాహోరీగా 'రాతిదూలం లాగుడు' పోటీలు.

- ప్రథమ బహుమతి గెలుపొందిన బెళగుప్ప ఎద్దులు.
- వడ్డె పాలెంలో వెల్లువెరిసిన ఆధ్యాత్మిక శోభ.
- జాతర మహోత్సవాలు తిలకించడానికి భారీ జన సందోహం.
- నేటితో జాతర మహోత్సవాలు ముగింపు.
- మూడవ బహుమతిని కమిటీ సభ్యులకు రూ. 30,000 అందజేత.
-వితరణ దాత ములకలేడు, టీడీపీ యువ నాయకుడు తలారి, నరసింహులు.





**కుందుర్పి , ఫిబ్రవరి 24,జన సముద్రం న్యూస్:**
వడ్డే పాళ్యం గ్రామంలో వీరాంజనేయ రథోత్సవం సందర్భంగా నిర్వహించిన వృషభ రాజుల రాతి దూలం తాగడం పోటీలలో హోరాహోరీగా పోటీ జరిగింది. ఈ పోటీలలో ఎనిమిది వృషభరాజుల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను వెలుగుప్ప నల్లటి ఎద్దులు 25 రౌండ్లలో అత్యధిక అడుగులను లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి.
ఈ పోటీలలో బెలుగుప్ప వృషభరాజులు గోపాల్ ప్రథమ బహుమతినీ మమ్మల్ని సురేందర్ బాబు వితరణతో రూ,50,000లను అందుకొన్నారు. ద్వితీయ స్థానంలో తోపుదుర్తి చెన్నప్ప వృషభ రాజుల నిలిచాయి. తృతీయ బహుమతిని మద్దెల చెరువు మాలకొండయ్య వృషభ రాజుల నిలిచాయి. నాలుగవ స్థానంలో గార్లదిన్నె పఠాన్ ఖాన్ వృషభ రాజుల నిలిచాయి. వడ్డీపాళ్యం గ్రామ ఆరాధ్య దైవం శ్రీ ప్రత్యక్ష గుడిబండ వీరాంజనేయ స్వామి రథోత్సవం వేడుకలు మూడవ రోజు కొనసాగినవి. ఈ వేడుకలు ప్రేక్షకులకు హాశ్యాలను అవధుల లేకుండా అత్యంత ఉత్సాహంగా జరిగాయి.
ఈ సందర్భంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఒంగోలు జాతి ఎద్ల రాతిదూలం లాగుడు పోటీలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి.
**విజేతలకు బహుమతుల ప్రధానం :**
ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మూడవ బహుమతిగా రూ. 30,000లును నగదును ములకలేడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నరసింహమూర్తి వారు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతృత్వాన్ని చాటుకున్న నరసింహమూర్తి వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.
యువ నాయకుడు నరసింహమూర్తి మాటల్లో..
"గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ ఉన్న రాతిదూలం లాగుడు పోటీలు మన సంస్కృతికి నిదర్శనం.ప్రతి ఏటా ఆలయ కమిటీ వారు ఇలాంటి పోటీలను నిర్వహించడం శుభసూచకంన్నారు.
ఈ పుణ్యకార్యంలో భాగస్వామినయ్యే అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
భారీ జనసందోహం: కుందుర్పి, శెట్టూరు మండలాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు, రైతులు తరలివచ్చి పోటీలను తిలకించారు.
పాల్గొన్న నేతలు: ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వీరాంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.
ఆధ్యాత్మిక శోభ : జై వీరాంజనేయ నామస్మరణతో వడ్డీపాళ్యం గ్రామం మార్మోగింది.

## ఒంటిమిట్టలో విద్యుత్ శాఖ 'జనం బాట'

- గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న విద్యుత్ శాఖ డైరెక్టర్ కే గురవయ్య
- సోలార్ విద్యుత్‌పై అవగాహన

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 24:**
ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం విద్యుత్ శాఖ డైరెక్టర్ కే గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 'జనం బాట' కార్యక్రమం ఒంటిమిట్ట లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఈ నాయక్, డీఈ సుబ్రహ్మణ్యం, ఏఈ జయ కేశవరెడ్డి మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.
గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించిన అధికారులు విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు.
లిప్రజలతో ప్రత్యక్షంగా సంభాషణ
'జనం బాట' కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామంలోతిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడారు. విద్యుత్ సరఫరా ఎలా ఉంది, వోల్టేజ్ సమస్యలు ఉన్నాయా,తరచూవిద్యుత్అంతరాయంజరుగుతోందా వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.
రైతులు, గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించగా అధికారులు వాటిని నోట్స్ తీసుకున్నారు. అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకుంటామని, మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడడం ద్వారా వాస్తవ పరిస్థితులు తెలిసి సమస్యలనుత్వరగా పరిష్కరించగలమని అధికారులు పేర్కొన్నారు.
ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాల్లో శుభ్రత
గ్రామంలోని బురుజు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను అధికారులు మరియు సిబ్బంది కలిసి తొలగించారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెట్లు, మొక్కలు పెరిగితే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ముందస్తు జాగ్రత్తగా ఇలాంటి మొక్కలను తొలగించడం అవసరమని చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సదుపాయాలు సురక్షితంగా ఉండేందుకు విద్యుత్ శాఖ తరచుగా తనిఖీలు చేస్తుందని పేర్కొన్నారు.
లిసోలార్ విద్యుత్ పై అవగాహన
ఈ సందర్భంగా డైరెక్టర్ కే గురవయ్య గ్రామస్తులకు సౌరశక్తి వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుతం విద్యుత్ అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ శక్తి వనరులను వినియోగించడం ఎంతో అవసరమని చెప్పారు. ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్



బిల్లులు తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించే అవకాశమూ ఉంటుందని తెలిపారు.
ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు.
సమస్యల పరిష్కారానికి చర్యలు
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. 'జనం బాట' కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల త్వరగా పరిష్కారం చూపించగలమని పేర్కొన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. గ్రామస్తులు కూడా విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ శాఖకు సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సిపిఐ మహాసభ సమావేశం

**కుందుర్పి, ఫిబ్రవరి 24, జనసముద్రం న్యూస్ ;**
మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో సిపిఐ పట్టణ మాసభను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక కమిటీ హాల్ లో సిపి మహాసభను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల, మల్లికార్జున, కళ్యాణదుర్గం సిపిఐ తాలూకా కార్యదర్శి జి గోపాల్ తదితరులు విచ్చేశారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.**
ఆపార్టీ కార్యకర్తలుచే సభ్యత్వంను వసూలు చేయాలని సూచించారు. అనంతరం కుందుర్పి పట్టణ కార్యదర్శిగా, కుందుర్పి గ్రామవాసి దివంగత కామ్రేడ్ పెద్ద నరసన్న కుమారుడు ,యస్,యన్, ధులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కుందుర్పి సిపిఐ





నూతన కార్యదర్శి ఎస్,ఎన్, మధు మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు జిల్లా మండల నాయకులకు తాలూకా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై మీరు ఉంచిన నమ్మకాన్ని ఆచరణలో చేయకుండా సిపిఐ పార్టీ కోసం, ప్రజాయిత సమస్యలు ప్రధాన కోసం, పార్టీ కార్యకర్తల సమస్యలు పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. సిపిఐ పట్టణ మహాసభకు కార్యకర్తలు హాజరై మహాసభను విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హరిదాసులు రామకృష్ణ బొమ్మన రామదాసు శామ్యూల్ అనిల్ మారుతి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి, కూరగాయల సాగుపై అవగాహన

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 24 / జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలం నల్గొండ గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి మరియు కూరగాయల రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కేవీకే కాలవచర్ల విశ్రాంతి శాస్త్రవేత్త ఈ. విజయ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఉద్యానశాఖ అధికారిణి విశ్రాంతి మాట్లాడుతూ గ్రామంలో సుమారు 200 ఎకరాల్లో మామిడి సాగు జరుగుతోందని తెలిపారు. వాతావరణ మార్పులు, పురుగుల నుండి కాయలను రక్షించే మామిడి కవర్లను రాయితీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే డ్రిప్, స్ప్రింక్లర్ల రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. శాస్త్రవేత్త ఈ. విజయ ప్రసాద్ మాట్లాడుతూ బూజు తెగులు




నివారణకు దినోకాప్ లేదా కెరాథెన్ వాడాలని, సల్ఫర్ మందులు వాడకూడదని సూచించారు. కూరగాయల్లో అధిక దిగుబడికి 13-0-45 పోషకాన్ని పిచికారీ చేయాలని, మామిడిలో పూత నిలబడి, పిందె పెరగడానికి ఎన్ ఏ ఏ హార్మోన్‌ను 20 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలని, తేనెమంచు పురుగు నివారణకు ఇమిడా, పండు ఈగ మరియు కాయ తొలిచే పురుగు నివారణకు ప్రతి స్ప్రేలో వేపనూనె వాడాలని రైతులకు సూచించారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ని దర్శించుకున్న జూలకంటి అక్కిరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 24;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని సోమవారం తిరునాళ్ళ సందర్భంగా టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండాది గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు గుజ్జుల పాపిరెడ్డి శాలువా కప్పి అక్కిరెడ్డి కి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2026-27 సంవత్సరానికి అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నిశాంత్ కుమార్ గారిచే అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ.



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 24 :**
2026-27 సంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నిశాంత్ కుమార్ గారిచే అక్రిడిటేషన్ కార్డులను డి ఎం ఎ సి కమిటీ సభ్యులకు మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అందజేశారు.

జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి సమావేశంలో ఆమోదం పొందిన 267 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడం జరిగింది.

అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న మిగిలిన పాత్రికేయులకు కూడా వారి అర్హత మేరకు తదుపరి సమావేశం లో మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.

# నారాయణ స్కూల్ విద్యార్థుల మంచి మనసు

## దాతల సహకారం కోరుతున్న విద్యార్థులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 23 ;**
మాచర్ల పట్టణంలోని నారాయణ స్కూల్లో మూడో తరగతి చదువుతున్న అన్నా చెల్లి ఓరుగంటి గహన్, రెండవ తరగతి చదువుతున్న నిత్య తమ మంచి మనసును చాటుకున్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్విక అరుదైన వ్యాధితో పుట్టడంతో పరీక్షించిన వైద్యులు వైద్యానికి 16 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. దిక్కుతోచని చిన్నారి తల్లిదండ్రులు తమ బిడ్డను బ్రతికించాలంటూ ప్రభుత్వాన్ని ప్రజలను పలువురి ద్వారా సోషల్ మీడియా వేదికగా తమ కష్టాన్ని చెప్పుకున్నారు. సోషల్ మీడియాలో చిన్నారి అనారోగ్య పరిస్థితుల్ని చూసి చెలించిన గహన్, నిత్య చిన్నారికి తమ వంతు సహాయం అందచేద్దామని తండ్రి ఓరుగంటి పురుషోత్తంను కోరారు. ఒక చిన్న ప్రాణాన్ని కాపాడేందుకు మీ చేయూత కావాలి అని ప్లకార్డు పట్టుకొని తమ వీధులలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సహాయం అభ్యర్థించారు. స్థానికులు చిన్నారికి తమ వంతు సహాయాన్ని అందజేశారు. త్వరలోనే కొంత అమౌంట్ను చేసి చిన్నారి పునర్విక వైద్య ఖర్చుల నిమిత్తం తండ్రి ఎకౌంటుకు పంపనున్నట్లు విద్యార్థుల తండ్రి పురుషోత్తం తెలిపారు.చిన్న వయసులోనే పెద్ద మనసు చాటుకున్న గహన్, నిత్యాలను స్థానికులు పలువురు అభినందిస్తున్నారు.

# 30వ వార్డు టీడీపీ కార్యకర్త పార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 24;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 30వ వార్డు నందు టీడీపీ కార్యకర్త నల్లబోయిన రాజేష్ అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయ ఛైర్మన్ కొమెర అనంతరాములు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాజారత్నం కుమారుడు రిషితేజ్ ని ఆశీర్వదించిన కజ్జం సైదయ్య, టీడీపీ నాయకులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 24 ;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం కుమారుడు చిరంజీవి రిషితేజ్ అన్నప్రాసన కార్యక్రమం మాచర్ల పట్టణం లోని తన స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులుకజ్జం సైదయ్య పలువురు టీడీపీ నాయకులు పాల్గొని చిరంజీవి రిషితేజ్ ను ఆశీర్వదించారు.

# కందులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నేతలు.

## బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రొడ్డ వెంకట్రావు.



**దొనకొండ ఫిబ్రవరి 24 జనసముద్రం :**
దొనకొండ పట్టణంలో కందులు కొనుగోలు కేంద్రం ని బిజెపి నేతలు పరిశీలించారు, అనంతరం మాజీ మండల అధ్యక్షుడు రొడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నా ఫెడ్, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కందులు క్వింటా 8000 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, మండలంలో కంది పంట పండించిన ప్రతి ఒక రైతు దళారులను నమ్ముకుని మోసపోకుండా తమ పంటను ప్రభుత్వం ప్రకటించిన 8000 మద్దతు ధరకు కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చుకుని అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు, ఓబిసి మాజీ మండల అధ్యక్షుడు దయ్యాల వెంకట్ రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 24 / జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. మిర్తిపాడు, ఉండేశ్వరపురం, బొబ్బిలంక, జాలిముడి, కాటవరం, మూనికూడలి గ్రామాల్లోని సుమారు 22 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరావు, మద్దాల యేసు పాదం, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చందవరం మరియు పోలేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**దొనకొండ ఫిబ్రవరి 24 జన సముద్రం :**
స్థానిక మండలంలోని చందవరం మరియు పోలేపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దొనకొండ మండల వ్యవసాయ అధికారి వి.బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకి ఏపీ ఎఫ్ ఆర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ గ్రామ వ్యవసాయ సహాయకులు చేయాలని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు ప్రభుత్వం ద్వారా 11 అంకెలు కలిగిన ఫార్మర్ ఐడి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ ఇంకా ప్రభుత్వం వారు అందించే వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. యాండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు కలిగి ఉన్న రైతులకు ఏపీ ఎయిమ్స్ ఫార్మర్ యాప్ డౌన్లోడ్ చేయాలని, ఈ యాప్ ద్వారా రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందుతుందని, అంతేకాకుండా రైతులే స్వయంగా ఈ పంట నమోదు చేసుకునే అవకాశం కూడా ప్రభుత్వం వారు కల్పించారని తెలియజేశారు.

అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ త్వరితగతిన ఈ పంట నమోదును పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ వెంకట్రావు, బహులార్ధ ప్రయోజన విస్తరణ అధికారి విన్ని బాబు,గ్రామ వ్యవసాయ సహాయకులు రమణయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

## పెరిగిన ధరలకు కుటుంబ పోషణకు జీతం 26000చేయాలి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 24**
లక్కిరెడ్డిపల్లి మండలంలో రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మూడు రోజుల దీక్షలో భాగంగా మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మరియు సహాయకురాళ్లు పాల్గొన్నారు

ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు జాల సుకుమారి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన మేరకు గ్రాటిట్యూడ్ ఇవ్వాలని అన్నారు కుటుంబ పోషణకు, ధరల పెరుగుదలకుఅనుగుణంగా, జీతం టీచర్లకు26,000 చేయాలని, సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు కార్మికులకు కనీస సౌకర్యం కల్పించాలని అన్నారు అర్హత కలిగిన ఆయాలను టీచర్లుగా నియమించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా గోడును విని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలలోని అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడిల ప్రధాన కార్యదర్శి ఓబుళమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభావతి,, రుక్మిణి,శిరీష, శైలజ చిట్టెమ్మ, గంగమ్మ, లక్ష్మీదేవి, నాగవేణి,భాగ్యమ్మ తదితర అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ పాల్గొన్నారు

# బీజేపీ నాయకులు మద్దిరేవుల వెంకటరమణ (74) అనారోగ్యంతో మృతి

## నివాళి అర్పించిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 24:**
రాష్ట్ర బిజెపి నాయకులు మద్దిరేవుల వెంకటరమణ (74) కడపలోని తన స్వగృహంలో అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లెకు చెందిన మద్దిరేవుల వెంకటరమణ (74) లక్కిరెడ్డిపల్లి, అనంతరం కడపలో వ్యాపారములో స్థిరపడ్డారు.

మొదటి నుంచి బిజెపి పార్టీ లో ఉంటూ రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొందిన నాయకుడు గా పేరుగాంచాడు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బీజేపీ కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ లాంటి నాయకులతో సుపరిచితులు. బీజేపీ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేశారు. మృతునికి భార్య, ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఇంటి పెద్దదిక్కుమృతిచెందడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

ఈరోజు స్వగ్రామం ఈడిగపల్లి లో అంత్యక్రియలు నిర్వహించినారు. ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, బిజెపి నాయకులు రామచంద్ర రెడ్డి, బిజెపి కృష్ణ, జయచంద్ర నాయుడు తదితరనాయకులు అంత్యక్రియల్లో పాల్గొని నివాళి అర్పించారు.

# ముగిసిన షటిల్ టోర్నమెంట్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 24 ద్వారకాతిరుమల.**
ద్వారకాతిరుమల ఎంఈఓ ఆఫీస్ దగ్గర నిర్వహించిన ద్వారక స్పోర్ట్స్ స్టార్స్ షటిల్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బ్యాడ్మింటన్ షటిల్ 4వ టోర్నమెంట్ నాలుగు రోజులు పాటు జరిగిన సోమవారం ఘనంగా ముగిశాయి.

ఈ పోటీల్లో సింగిల్స్ విభాగంలో విజేతగా భీమవరానికి చెందిన ప్రథమ బహుమతి విజయ్ మరియు డబల్ విభాగంలో విజేతగా కాకినాడకు చెందిన ప్రథమ బహుమతి ప్రవీణ్, నాని వీరికి ప్రైజ్ మనీప్రథమరూ. 15000/-,ద్వితీయ,రూ. 10,000/-, తృతీయ రూ. 4,000/,బహుమతులను దాతలు అందించారు. విజేతలకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం దాతలకు మొగతడకల శ్రీనివాసరావు, ఓం ప్రకాష్, ఇమ్మడి రత్నాజీ, మట్టపర్తి రూపేష్ కుమార్ ,మల్లిపెద్ది రాజేంద్ర , మహంకాళి గంగాధర్, గువ్వల మావుళ్ళు, గోరంట్ల చంద్రం, ఇమ్మడి శ్రీనివాసరావు వీరికి కమిటీ సభ్యులు మెమొంటోనుఅందజేశారు. దాతలు మాట్లాడుతూ... దాదాపు 8 సంవత్సరాల తర్వాత ద్వారకాతిరుమలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్లేయర్స్ లకు రూము మరియు భోజన వసతి కల్పించి టోర్నమెంట్ను విజయవంతం చేసిన కమిటీ సభ్యులను అభినందించారు.

# సీసీ రోడ్ల, డ్రైనేజ్ నిర్మాణం పనులను ప్రారంభించిన భూక్యా చిరంజీవి నాయక్ బాడవ తండా సర్పంచ్





**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బాడవ తండా గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా రూ .5 లక్షలు మంజూరు చేశారు. ఐదు లక్షల వ్యాయామంతో సీసీ రోడ్డు , డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ భూక్య చిరంజీవి నాయక్ మంగళవారం ప్రారంభించారు. మామిడి తండాలో ఎనిమిదో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించి మాట్లాడుతూ ఇట్టి సిసి రోడ్ల డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు ఇప్పించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి సర్పంచ్ చిరంజీవి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడతాయని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్టు సర్పంచ్ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాణోతు సైదా, మాజీ సర్పంచ్ గోవిందు నాయక్, మెంబర్స్ బాబు, సైదా, శ్రీను బాబు,శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగ నాయక్, గ్రామ పెద్దలు హనుమా, కోటా, దుద్య, కోకా, భూక్యా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

**- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి**
**- ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 24:

కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరైవ్- అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే అరైవ్-అలైవ్- 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.

రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అరైవ్-అలైవ్ కాంపైన్-2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 3000 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధకళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు. ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్ రాజు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.

అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.

చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి, హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

అనంతరంరోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్,రమాదేవి, విజయ, రాకేష్, విజయసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కలిసికట్టుగా కృషి చేద్దాం

**- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్.**
**- మేయర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మెప్మా సిబ్బంది.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 24:

మహిళల ఆర్థిక స్వావలంబనకు అందరం కలిసికట్టుగా సమిష్టి కృషి చేద్దామని కొత్తగూడెం మున్సిపల్‌కార్పొరేషన్‌మేయర్‌మూడ్ గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో,బొకేఅందించి, అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ మెప్మా పీడీ రాజేష్ తో మెప్మాలో మహిళలకు ఆర్థిక బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా సుజాతనగర్ మండలంలో నాలుగు డివిజన్లు మున్సిపాలిటీలో కలవడంతో అందులో పని చేస్తున్న వివోఏలు ప్రస్తుతం మున్సిపాలిటీలో జాయిన్ అయినందున మెప్మాలో వారు ఆర్పీలుగా కొనసాగనున్నారు.


కొత్తగూడెం మేయర్ ని కలిసిన మెప్మా సిబ్బంది

ఇకనుంచి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగామహిళలఆర్థిక బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దామని మేయర్ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రాజేష్, ఏపీఎం యశోద, కంప్యూటర్ ఆపరేటర్లు నాగమణి, లలిత, ఆర్పీలు యార్లగడ్డ మాధవి, బచ్చలకూర పద్మావతి, కున్సోత్ లీల, కిలారి అరుణ, ఆకునూరి సౌజన్య, అజ్మీరా శంకర్, తానికొండ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నూతన ఒరవడి:ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**- చెత్తకు విలువ కల్పిస్తూ 20 రకాల నిత్యవసర వస్తువుల పంపిణీ**
**- జగ్గయ్యపేట నియోజకవర్గంలో స్వచ్ఛ రథాలకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 24:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ లో వినాయకుడి గుడి వద్ద అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వచ్ఛ రథం (వాహనం) ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ**

గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు వ్యర్థాలకు విలువ కల్పించి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు.

ఇంటింటికి వచ్చే స్వచ్ఛ రథం వాహనానికి పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వ్యర్థాలను ఇస్తే వాటిని తూకం వేస్తారని తెలిపారు.

ఆ వ్యర్థాల విలువకు సమానమైన నగదును లెక్కించి, దానికి బదులుగా సబ్బులు టూత్ పేస్టులు ఉల్లిపాయలు వంటి సుమారు 20 రకాల నిత్యావసర సరుకులు అక్కడికక్కడే అందజేస్తారని వెల్లడించారు గ్రామాలను చెత్తరహితంగా మారడం ప్రజలకు ఇంటి వద్ద సరుకులు అందించడం వాహనదారులకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అన్నారు.

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం విజయం సాధించింది అన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ రథం – స్వచ్ఛ సంకల్పం కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి . నితిన్, ఎల్ ఎస్ సి ఎస్ సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు ,ఈఓ షేక్ ఖాసిం మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఆలూరుఫిబ్రవరి 26 నుండి జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం.
## ప్రతి ఒక్క జనసేన కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలి.

( కర్నూలు జిల్లా) ఆలూరు
జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 24:-

ఆలూరు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 26వ తేదీ నుండి ప్రారంభం కానుందని కర్నూలు పార్లమెంట్ ఉద్యమి సభ్యత్వ పర్యవేక్షకులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గానికి 70 నుండి 100 మంది సాధిక్ లను ఎంపిక చేసామని వారు ప్రతి ఒక్క కార్యకర్తని జనసేన ఉద్యమి సభ్యత్వం చేస్తారని ప్రతి ఒక్క జనసేన కార్యకర్త సద్వినియోగం




చేసుకోవాలని ఈ ప్రక్రియ ఫిబ్రవరి 26 నుండి మార్చి 10వ తేదీ వరకు కొనసాగనుంది అని అన్నారు.

జనసేన ఉద్యమ సభ్యత్వం పొందిన కార్యకర్తకు ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరుగుతే 50వేల రూపాయల వరకు హాస్పిటల్ ఖర్చు మరియు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని తెలిపారు.

ఇప్పటివరకు రాష్ట్రంలో వందల మంది జనసైనికులు ప్రమాదవశాత్తు మరణించారని వారికి 5 లక్షల రూపాయల చెక్కు రూపంలో పవన్ కళ్యాణ్ అందించారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జులు, సమన్వయకర్తలు షేక్ హర్షద్, అకెపోగు రాంబాబు, జవాజి రేఖ, మల్లప్ప, లక్ష్మన్న, సిజి రాజశేఖర్, ప్రభుత్వంలో వివిధ హోదాలో ఉన్న డైరెక్టర్లు పి.బి.వి సుబ్బయ్య, ఉదయ్ కుమార్, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీమతి సరోజ , జనసేన ఐటి కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

తూర్పుగోదావరి / సీతానగరం /
ఫిబ్రవరి 24 / జనసముద్రం న్యూస్ :

సీతానగరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మంగళవారం ప్రారంభం కాగా, పరీక్ష రాసే విద్యార్థులు 247 మందికి గాను, 242 మంది విద్యార్థులు హాజరు కాగా, 5 మంది విద్యార్థులు గైహాజరైనట్లు జూనియర్ కళాశాల ఇంచార్జ్ బాబురావు తెలిపారు.

# ఫిబ్రవరి 26న జరుగనున్న ముటుకూరు వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ళ మహోత్సవం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ఫిబ్రవరి 24:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం ఫిబ్రవరి 26వ తేదీన జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎలక్ట్రిక్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ఆయన కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# వెల్దుర్తిలో ఉరేసుకొని వృద్ధుడు ఆత్మహత్య



జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 24 ;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి లో రజక కులానికి చెందిన ఎడవల్లి బాలయ్య కుమారుడు గురవయ్య, 76 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుడు గుడిసెలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 24 ద్వారకాతిరుమల.

ద్వారక తిరుమల మండలం పి. కన్నపురం గ్రామ పంచాయతీలో రూ.50 లక్షల రూపాయలతో అంతర్గత సి సి రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు మంజూరు చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకి , మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ కి గ్రామ పార్టీ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సి సి రోడ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన గ్రామ కూటమి నాయకులు

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ టీడీపీ అధ్యక్షులు కూరపాటి రమేష్, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అంబటి పండు ,బిజెపి నాయకులు అంబటి సుబ్బారావు,గ్రామపార్టీ నాయకులు, తుంగ శివ, బత్తిన శ్రీను , బాదిన పండు , ముచ్చ శ్రీను , పైడిమల మధు ,నాగరాజు , శ్యామ్ , ఏడుకొండలు ,ఆనందరావు, సాయి , రామకృష్ణ,శ్రీకాంత్ ,సత్తిబాబు ,కృష్ణం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న జరగనున్న నీలంపాటి అమ్మవారి తిరునాళ్ళ




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఫిబ్రవరి 24;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని అడిగొప్పల నిదానంపాటి అమ్మవారి తిరునాళ్ళ మార్చి 8వ తేదీన జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

# సిపిఎం పార్టీ నుండినలుగురు సస్పెన్షన్

**- నలుగురు సిపిఎం పార్టీ సభ్యుల సస్పెండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ నిర్ణయం**
**- సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ వెల్లడి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 24:

సిపిఎం పార్టీకి చెందిన నలుగురు వ్యక్తులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ మండల కమిటీ నిర్ణయం తీసుకుందని ఆ పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వివరాల్లోకి వెళితే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల జరిగిన 21వ డివిజన్ ఎన్నికల్లో నాయకుల గూడెం గ్రామానికి చెందిన పార్టీ సభ్యులు చల్లా ఏడుకొండలు, చల్లా అశోక్, చల్లా నాగేంద్ర, చల్లా నరసింహారావులను పార్టీ నిర్ణయాన్ని , పార్టీ క్రమశిక్షణను, ఉల్లంఘించి కార్పొరేషన్ ఎన్నికల్లో చల్లా నాగేంద్ర రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరించినందుకు, పార్టీని ఓడించడానికి ప్రయత్నం చేసినందుకు వారిని పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తూ పార్టీ మండల కమిటీ నిర్ణయం తీసుకుందనీ తెలిపారు.

పార్టీ నిర్ణయాలను క్రమశిక్షణను, ఉల్లంఘించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఇకనుంచి చల్లా ఏడుకొండలు, చల్ల అశోక్, చల్లా నాగేంద్ర, చల్లా నరసింహారావులకు, సిపిఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కొన్ని శక్తులు పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినప్పటికీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి సిపిఎం అభ్యర్థిని గెలిపించిన Myself శ్రేణులకు, సానుభూతిపరులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు
## వ్యవసాయ అధికారి రాంప్రసాద్





జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 24, టేక్మాల్

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగీ గ్రామంలో రైతు సంఘం సీఈఓ వెంకటేశం ఆధ్వర్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఐ సి ఐ సి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సంఘ సభ్యులకు హార్వెస్టర్, బేలర్, ట్రాక్టర్ ను ఉచితంగా పంపిణీ చేశారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ..

రైతులు కలిసి ఉంటే సంఘం బలోపేతానికి ఫౌండర్లు ముందుకు వస్తారన్నారు. పంటల సాగుపై పూర్తి అవగాహన కలిగి ఉండి చిరుధాన్యాలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో

ఐ సి ఎం ఆర్,- ఐ ఐ ఎం ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీనివాస బాబు, సీనియర్ సైంటిస్ట్ సంగప్ప, రీసెర్చ్ అసోసియేట్ రఫీ, ఐసిఐసిఐ డెవలప్మెంట్ అధికారి శ్రీలత సిసిట్ల, రైతు సంఘం అధ్యక్షులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram